

## తుల

చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు
**ఆదాయం: 2 వ్యయం: 8**
**రాజపూజ్యం: 1 అవమానం: 5**

**చైత్రం:** ఈ నెల మిశ్రమంగా ఉంటుంది. తలపెట్టిన పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. మాసాంతంలో మార్పు వస్తుంది. ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. పదోన్నతి, స్థాన చలన సూచన.

**వైశాఖం:** అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. ఇంట్లో పెద్దల సహకారం లభిస్తుంది. సమాజంలో గుర్తింపు పొందుతారు. అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. స్నేహితులతో వాదనకు దిగకండి.

**జ్యేష్ఠం:** ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు. పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి. పాత బాకీలు ఆలస్యంగా వసూలు అవుతాయి. ఉద్యోగులు అధికారుల విమర్శలు ఎదుర్కోవాల్సి రావచ్చు. మాసాంతంలో పుంజుకుంటారు.

**ఆషాఢం:** ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. నలుగురిలో గుర్తింపు లభిస్తుంది. భూ లావాదేవీల్లో సత్ఫలితాలు సాధిస్తారు. గృహ నిర్మాణాది పనులు చేపడతారు. కొత్త వ్యక్తులతో పనులు నెరవేరుతాయి.

**శ్రావణం:** ప్రయాణాల మూలంగా ఖర్చులు ఉంటాయి. ఉద్యోగులకు అనుకూల వాతావరణం ఉంటుంది. అధికారులతో స్నేహంగా ఉంటారు. వ్యాపార విస్తరణ పనులు వాయిదా వేసుకోవడం మంచిది.

**భాద్రపదం:** ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. కష్టానికి తగిన ప్రతిఫలం పొందుతారు. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. విద్యార్థులు ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఆశ్వయుజం:** పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. వ్యాపారులకు సిబ్బంది సహకారం లభిస్తుంది. ఖర్చుల నియంత్రణ అవసరం. రాజకీయ నాయకులు, ప్రభుత్వ పనులలో నిమగ్నమై ఉంటారు.

**కార్తీకం:** ఈ నెలలో ప్రథమార్ధం కంటే మాసాంతంలో కొన్ని అనుకూల ఫలితాలు ఉంటాయి. ప్రణాళికతో పనులు పూర్తిచేస్తారు. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది.

**మార్గశిరం:** కుటుంబ పెద్దలతో సఖ్యత నెలకొంటుంది. చాకచక్యంగా వ్యవహరిస్తారు. నూతన ఆదాయ మార్గాలను అన్వేషిస్తారు. ఆదాయం క్రమేణా పెరుగుతుంది. సంతోషంగా ఉంటారు. మాసాంతంలో ఆత్మీయులతో, కొత్తగా పరిచయమైన వ్యక్తులతో ఇబ్బందులు ఉండవచ్చు.

**పుష్యం:** ఈ నెలలో గ్రహస్థితి సామాన్యంగా ఉంది. అనవసరమైన ఖర్చులు ఉంటాయి. మానసికంగా ప్రశాంతత లోపిస్తుంది. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. బాధ్యతలు నిర్వర్తించడంలో శ్రమ అధికం అవుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం.

**మాఘం:** ప్రారంభించిన పనులు నిర్ణీత సమయంలో పూర్తవుతాయి. స్వయం ఉపాధిలో ఉన్నవాళ్లకు మంచి అవకాశాలు లభిస్తాయి. వ్యాపారులకు భాగస్వాములతో సత్సంబంధాలు ఏర్పడతాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**ఫాల్గుణం:** సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. వివాహాది శుభకార్యాలు చేపడతారు. తీర్థయాత్రలు, విహారయాత్రలు చేస్తారు. ప్రణాళిక బద్ధంగా పనులు నెరవేరుస్తారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న వారికి విజయం. వివాదాలకు దూరంగా ఉండండి.

*** ఈ రాశివారికి గురువు సప్తమంలో (ఏప్రిల్ 31), ఏడాదంతా అష్టమంలో ఉంటాడు. ఐదింట శని, ఆరింట రాహువు, వ్యయంలో కేతువు సంచరిస్తారు. శని, రాహుకేతువులు అనుకూల, గురువు మిశ్రమ ఫలితాలు ఇస్తారు. దత్తాత్రేయస్వామి ఆరాధనతో మేలు చేస్తుంది.**



## వృశ్చికం

విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ
**ఆదాయం: 8 వ్యయం: 14**
**రాజపూజ్యం: 4 అవమానం: 5**

**చైత్రం:** ఆర్థిక సమస్యలు తొలగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. పై అధికారుల మన్ననలు అందుకుంటారు. సంకల్ప బలంతో ముందుకు వెళ్తారు. సంయమనంతో వ్యవహరిస్తే విజయం మీదే.

**వైశాఖం:** ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. అన్ని విషయాల్లో ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. కుటుంబ పెద్దల సహకారంతో పనులు పూర్తవుతాయి.

**జ్యేష్ఠం:** పనులు మొదట్లో మందకొడిగా సాగినా, సకాలంలో పూర్తవుతాయి. పట్టువిడుపులతో ప్రయోజనం పొందుతారు. ఆర్థికస్థితి స్థిరంగా ఉంటుంది. నూతన ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తాయి.

**ఆషాఢం:** ఈ నెలలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. భూములు, వాహనాల మూలంగా పనులు నెరవేరుతాయి. ఆస్తుల ద్వారా ఆదాయం వస్తుంది. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. నెలాఖరులో అభీష్ట సిద్ధి.

**శ్రావణం:** ఈ నెలలోనూ అనుకూల ఫలితాలు పొందుతారు. వ్యాపారం లాభదాయకంగా సాగుతుంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవడం వల్ల సత్ఫలితాలు సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది.

**భాద్రపదం:** మొదలుపెట్టిన పనులు వేగవంతంగా పూర్తవుతాయి. విద్యార్థులు విజయం సాధిస్తారు. సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. ఉద్యోగులు అధికారులతో స్నేహంగా ఉంటారు.

**ఆశ్వయుజం:** ఈ నెలలో అనుకూల ఫలితాలు ఉంటాయి. పనుల్లో జాప్యం ఉండదు. మాసాంతంలో ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఒత్తిడిని అధిగమిస్తారు. అధికారుల సహకారం లభిస్తుంది.

**కార్తీకం:** కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఉద్యోగులకు అధికారుల అండదండలు లభిస్తాయి. వ్యాపారం సజావుగా సాగుతుంది. లాభాలు గడిస్తారు. ఆరోగ్యంగా ఉంటారు. వాహనాలు, భూముల విషయంలో ఖర్చులు ఉంటాయి.

**మార్గశిరం:** ఉద్యోగులకు అందరి సహకారం లభిస్తుంది. కళాకారులకు కొత్త అవకాశాలు లభిస్తాయి. పాత మిత్రులను కలుసుకుంటారు. వారితో ఉత్సాహంగా కాలం గడుపుతారు. విద్యార్థులకు అనుకూలం.

**పుష్యం:** ఆత్మీయులు, స్నేహితులతో పనులు నెరవేరినప్పటికీ, ఖర్చులు పెరుగుతాయి. వివాదాలకు దూరంగా ఉంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. నలుగురికి సాయపడే పనులు చేస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. ఆర్థిక స్థితి మెరుగవుతుంది.

**మాఘం:** అనవసరమైన ఆలోచనలతో ఒత్తిడికి గురవుతారు. ప్రారంభించిన పనులను పట్టుదలతో పూర్తిచేస్తారు. వ్యాపారంలో లాభాలు గడిస్తారు. కొత్త ఒప్పందాలను వాయిదా వేసుకోవడం మంచిది.

**ఫాల్గుణం:** ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. నిర్ణీత సమయంలో పనులు పూర్తవుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగులకు కార్యస్థలంలో సంతృప్తికర వాతావరణం ఉంటుంది.

**** ఈ రాశివారికి గురువు ఆరింట (ఏప్రిల్31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా సప్తమంలో ఉంటాడు. నాలుగింట శని, ఐదింట రాహువు, లాభంలో కేతువు సంచరిస్తారు. గురువు, కేతువు పూర్తి అనుకూల ఫలితాలు ఇస్తారు. శని, రాహువు ప్రతికూలంగా ఉన్నారు. శివుడు, దుర్గాదేవి ఆరాధనతో శుభఫలితాలు పొందుతారు.***